సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
బుధవారం 7 ఆగస్టు 2024
పేజీలు : 13

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి

★ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం కాల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జిల్లాఅదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయ శంకర్ 90వ జయంతి వేడుకలు పురస్కరించుకొని వారి యొక్క సేవలను కొనియాడారు. మిగతా 3లో

### బీజేఎంసీ హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో

# ఉపాధ్యాయుల కొరత

- ఒకే తరగతి నక్కి నక్కి కూర్చొంటున్న విద్యార్థులు
- సిబ్బంది కొరతతో అవస్థలు పడుతున్న విద్యార్థులు
- కొంత మంది బెంచీలపై, మరికొంత మంది కింద కూర్చొని తరగతి గదులకు హాజరవుతున్న విద్యార్థులు
- సమస్యను పరిష్కరించాలని కోరుతున్న స్థానికులు



ఒకే తరగతి గదిలో ఇరుకుగా కూర్చొన్న విద్యార్థులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో సరిపడా ఉపాధ్యాయులు లేక హరిగోస పడుతున్నారు. తరగతికి ఉండాల్సిన సంఖ్య కంటే పరిమితికి మించి విద్యార్థులు ఉండటంతో అవస్థలు పడుతున్నారు. విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల కూర్పులో విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 40 మంది ఉండాల్సిన తరగతి గదిలో ఏకంగా 120 నుంచి 140 మందిని ఒకే చోట కూర్చొబెడుతున్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడటమే కాకుండా పాఠశాలలో పని చేస్తున్న అరకొర సిబ్బంది సైతం విద్యాబోధనకు నానా ఇబ్బందులు పడుతున్నారు. కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సరిపడా ఉపాధ్యాయులు లేక ఇబ్బందులను చవిచూస్తున్నారన్నారు. మిగతా 2లో

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

★ చేగూర్‌లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బాలింతలంతా తమ బిడ్డలకు పోతపాలు కాకుండ తల్లిపాలు తాగించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్య ఎదుగుదలకు దోహదం చేస్తాయని ఆ యన పేర్కొన్నారు. నందిగామ మండలం చేగూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వళన గావించి తల్లిపాల వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. మిగతా 2లో

## తెలంగాణ చరిత్రలో ఎప్పటికి గుర్తుండిపోయే వ్యక్తి ప్రొ.జయశంకర్

-ఎమ్మెల్యే కాలె యాదయ్య -చేవెళ్లలో ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) ःతెలంగాణ చరిత్రలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎప్పటికి గుర్తిండిపోయే వ్యక్తని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలను మంగళవారం చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ఆయన హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జయశంకర్‌సార్ సేవలను గుర్తు చేశారు. మిగతా 2లో

## తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలి

★ రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్



పూడూర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06)ః రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. మంగళవారము జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి పూడూర్ మండలం మిర్జా పూర్ గ్రామం స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల,సోమన్ గుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన స్వచదనం-పచ్చదనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాలలో పచ్చదనం, వాతావరణ సమతుల్యానికై మొక్కలు నాటాలని, రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరి చేరవని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం,- పచ్చదనం 5 రోజుల కార్యక్రమాలలో పరిసరాలన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు . ప్రతి క్లాసు రూమ్ లో ఫ్యాన్స్ , లైట్స్ ఉండేలా చూడాలని, టై లెట్స్ పరిశుబ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగతా 3లో



## మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06): షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్దే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, ఓపెన్ డ్రైనేజీ పనులను చైర్మన్ నరేందర్, స్థానిక కౌన్సిలర్ నడికూడ సరితా యాదగిరి యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అంధిస్తానని ఆయన అన్నారు. దశలవారిగా వార్డులను అభివృద్ధి చేయడం జరుగుతుందని, వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీ కి అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి, షాద్‌నగర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకన్న, ఏఈ రాయుడు, నాయకులు విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, తిరుపతి రెడ్డి, బాబర్‌ఖాన్, గడ్డం శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, రాములు, విజయ్‌కుమార్, శ్రీశైలంగౌడ్, అందె పైలయ్య, అర్జున్ లక్ష్మణ్, శ్రీధర్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణదానంతో సమాసం

- బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
- ఘనంగా శ్రీవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు
- శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహారెడ్డి





షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06): రక్తదానం ప్రాణదానంతో సమానమని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్ వద్ద శివాలయంలో వేద పాఠశాల పండితుల ఆద్వర్యంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. జన్మదిన వేడుకల్లో భాగంగా శ్రీవర్ధన్ రెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, కొప్పు భాషా, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహారెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేయించి శ్రీవర్ధన్‌రెడ్డికి వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని దానాల్లో కన్నా రక్త దానం ఉన్నతమైనదని అన్నారు. ఆపద సమయంలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల వారి ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం చేసిన వారు ప్రాణదాతలతో సమానమని వారు పేర్కొన్నారు. శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం పట్ల అపోహలు తొలగించుకోవాలని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అద్భుత అవకాశం రక్తదానం చేయడం వల్ల లభిస్తుందని ఆయన అన్నారు. ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన సూచించారు. తన జన్మదినం సందర్భంగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, మనం నాటిన ప్రతి భవిష్యత్తులో మహావృక్షమై బావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరంక్షించుకునే భాద్యత కూడా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులకు శ్రీవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అందె బాబయ్య, ప్యాట అశోక్, చెట్లవెంకటేశ్, హరిభూషన్, హరీష్ ముదిరాజ్, శ్రీనివాస్‌చారీ, కుర్మయ్య, వెంకటేశ్‌యాదవ్, సందీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రలో ఎప్పటికి గుర్తుండిపోయే వ్యక్తి ప్రొ.జయశంకర్

**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరంతర కృషి, దృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికి మరిచిపోరని తెలిపారు. ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా తెలంగాణకు దిక్సూచిగా నిలిచారన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సేవలు వెలకట్టలేని, ఆయన అందరి హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయారని, జయశంకర్ ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ మాజీ చైర్మెన్ పడాల వెంకటస్వామి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, సున్నపు వసంతం, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పీఏఎసీ చైర్మెన్లు దేవర సమతావెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ రేణుకాచారి, చేవెళ్ల విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు అవుసుల శ్రీనివాసచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంభులింగాచారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులు వి.ఆనంద్‌చారి, కోశాధికారి వేణుగోపాల్‌చారి, సీనియర్ జర్నలిస్ట్ వడ్ల శ్రీనివాస్‌చారి, ఆలయ పూజారి రాఘవేందర్‌చారి, విశ్వకర్మ సంఘం సీనియర్ నాయకులు లింగాచారి, మోనాచారి, మాణిక్యచారి, యాదగిరిచారి, విశ్వకర్మ కమిటీ సభ్యులు శేఖర్‌చారి, వీరాచారి, శ్రీశైలం, రాజు, మహేశ్, పెంటయ్యచారి, బ్రహ్మచారి, శ్రీధర్‌చారి తదితరులు ఉన్నారు.

## షాబాద్ గ్రామ పంచాయితీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



షాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్ట్ 06) : మండల కేంద్రంలో ప్రభుత్వం చెప్పటిన స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని అడిషినల్ కలెక్టర్ ప్రతిమా సింగ్ విస్తృతంగా పర్యటించారు. షాబాద్ పహిల్మాన్ చెరువును సందర్శించారు.అక్కడ పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం వేయరాదని హెచ్చరించారు.అనంతరం నర్సరీ వనాన్ని పరిశీలించారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రపరిచి స్వచ్ఛమైన మంచినీటికి సరఫరా చేయాలని సూచించారు.స్వచదనం పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఎప్పటికప్పుడు లెక్కలు చూపించాలనీ సూచించారు.డంపింగ్ యార్డ్ ను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరు గా సేకరించాలని,లేని ఎడల సిబ్బంది వేరు పరచాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, గ్రామ పంచాయితీ సెక్రటరీ,ఎ పి ఎం వీరా సింగ్,ఎ పి ఒ నర్సింలు,అంగన్వాడి ఉపాధ్యాయులు,గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాల ఆవశ్యకత, ప్రాముఖ్యతను వివరించారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాపించాలని, తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ప్రియాంకశివశంకర్ గౌడ్, సిపిడిఓ నాగమణి, తహసీల్దార్ రాజేష్, ఎంపిడిఓ సుమతి, మాజీ సర్పంచ్ మణెమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింహులుయాదవ్, నందిగామ మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కుమారస్వామి గౌడ్, మండల వైద్యాధికారి స్రవంతి, జిమ్స్ఆసుపత్రి వైద్యులు, స్థానిక నాయకులు పసుల బుచ్చయ్య, దేపల్లె శంకరయ్యగౌడ్, కావలి కృష్ణయాదవ్, అంగన్‌వాడి టీచర్లు, ఆశాకార్యకర్తలు, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీజేఎంసీ హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో

# ఉపాధ్యాయుల కొరత

**మొదటిపేజీ తరువాయి...** దీంతో 40 మంది కూర్చోవాల్సిన విద్యార్థులు 120-140 మంది ఒకే తరగతిలో కూర్చుంటున్నారు. దీంతో తరగతి గదిలో బెంచీలతో పాటు కింద కూర్చొని విద్యార్థులు పాఠాలు వింటున్నారు. కొంత మంది విద్యార్థులు కింద కూర్చోవడానికి అనుకూలంగా లేకపోవడంతో తీవ్ర నడుం నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఇక ఉపాధ్యాయుల సంగతి చెప్పాల్సిన పని లేదు. కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో నిత్యం నరకం అనుభవిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సిబ్బందిని నియమించాల్సిందిపోయి ఇప్పటికీ నియమించకుండా కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, సరైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యాబోధనను అందిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం ఇందుకు విరుద్ధంగా విద్యార్థులను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఉపాధ్యాయులను సాధ్యమైనంత త్వరగా నియమించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఒకే తరగతి ఏకంగా 120 మంది 140 మంది విద్యార్థులు...

హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో సరిపడా సిబ్బంది కొరత స్పష్టంగా కనిపిస్తుంది. విద్యార్థులు వేరువేరుగా కూర్చోవాల్సింది పోయి ఒకే తరగతిలో ఇరుకు ఇరుకుగా కూర్చోవడం కనిపిస్తుంది. విద్యార్థులు అలా కూర్చోవడం వల్ల నాణ్యమైన విద్యను ఉన్న అరకొర సిబ్బంది సైతం అందించలేకపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకే తరగతిలో ఏకంగా 120 మంది విద్యార్థులు అంటే సాధారణ విషయం కాదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## చెరువులను సందర్శించిన కార్పొరేషన్ మేయర్, కమిషనర్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఆగస్టు 06): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఐదు రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం రెండో రోజున చెరువులను కార్పొరేషన్ మేయర్ తోపాటు కమిషనర్ సందర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం తలపెట్టిన కార్యచరణలో భాగంగా మేయర్ తో పాటు కమిషనర్ ప్రజా ప్రతినిధులు కలిసి స్వచ్ఛదనం- పచ్చదనం లో పెద్ద చెరువు మంత్రాల చెరువు సందర్శించి పరిసరాలను పరిశుభ్రతకు కార్యనిర్వాన నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికులకు చెత్త రహితంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు,కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా, మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, మేనేజర్ చంద్రప్రకాష్, డి ఈ వెంకన్న, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ డీ ఈ ఈ ఏ ఈ ఈ వాటర్ వర్క్స్ ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలి

**మొదటిపేజీ తరువాయి...**

గ్రామం లో మిషన్ బగీరత ద్వార వచ్చే నీటిని శుద్ధి చేస్తున్న విధానాన్ని, శుద్ధి చేసిన జలాల నాణ్యతను టెస్టింగ్ యంత్రం ద్వారా స్వయంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ,తాగునీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, శుద్ధి చేసిన తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రతిరోజు వాటర్ టెస్టింగ్ జరపాలని సూచించారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తూ నీటిని క్లోరినేషన్ జరిపించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీళ్ళు పోసి వాటిని సంరక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్, డిఆర్డిఎ శ్రీనివాష్, డి పి ఓ జయసుధ, తహసిల్దార్ భరత్, మిషన్ బగీరథ ఇఇ బాబు శ్రీనివాష్,సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ పాండు, ఏఓ తులసిరాం, ఎపిఓ రాములు, ఎపిఎం బందయ్య, మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్, మీర్జాపూర్ గ్రామస్తులు సుభాష్, అఫ్జల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సీఐ శ్రీధర్‌రెడ్డి



డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 6): తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా కొడంగల్ సర్కిల్ సీఐ శ్రీధర్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో ప్రశంసా పత్రం అందుకున్నారు. 2023లో సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ హత్య కేసును ఛేదించి పరిశోధన అనంతరం చార్జ్‌షీట్ వేయడం జరిగింది. ఆ కేసులో వాదోపవాదాలు విన్న సంగారెడ్డి న్యాయస్థానం నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు చేసిన సీఐ శ్రీధర్‌రెడ్డికి రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రశంసా పత్రం అందించి అభినందించారు. అదే విధంగా పరిగి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో న్యాయస్థానం నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించడంతో అప్పటి పరిగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన డీకే. లక్ష్మీరెడ్డితో పాటు కొడంగల్‌లో రజాఖాన్ అనే బాలుడిని హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో అప్పటి కొడంగల్ ఇన్‌స్పెక్టర్ బి. శంకర్‌కు డీజీపీ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.

# రైతు బిడ్డకు 5 ప్రభుత్వ ఉద్యోగాలు



మహ్మద్ సంయుద్దిన్

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): ఉద్యోగం సంపాదించాలంటే ఈ రోజుల్లో ఆషామాషీ కాదు. వచ్చే నోటిఫికేషన్లు తక్కువ, పోటీ ఎక్కువ. ఈ పోటీని తట్టుకుని ఓ యువకుడు ఒకే సారి 2022లో నోటిఫికేషన్ దరఖాస్తులు చేసుకోగా 2023లో ఐదు పరీక్షలు హాజరై పరీక్షలు రాశారు. 2024 లో వెలువడిగా ఉత్తీర్ణతలు ఐదు పరీక్షల్లో విజయం సాధించాడు. ఇందులో 1.ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ 2.పాలిటెక్నిక్ లెక్చరర్. 3.గ్రూప్ 4. ఏఈ అసిస్టెంట్ ఇంజనీర్. 5. గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. అతనే మోమిన్ పేట్ మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సంయుదిన్ ఈ ఘనత సాధించాడు. ఒకే సారి 5 ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరేందుకు అర్హత సాధించాడ గొప్ప విషయం.

రైతు బిడ్డకు ఒకేసారి 5 ప్రభుత్వ ఉద్యోగాలు

సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన మహమ్మద్ సంయుద్దీన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని పోటీ పరీక్షల్లో విజేతగా నిలిచాడు. వీటిలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఎఇఇ మాత్రం పోస్టును ఎంచుకుంటున్నట్లు తెలిపాడు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ఆశావాహులకు ఈ యువకుడు మార్గదర్శిగా నిలిచాడు. తండ్రి మహ్మద్ కరీముద్దీన్ స సాధారణ రైతు తల్లి అక్బర బేగం గృహిణి, తండ్రికి వ్యవసాయ పనుల్లో కిరాణం దుకాణంలో చేదోడువాదోడుగా ఉంటూ తన విజయానికి బాటలు వేసుకున్నాడు. స్థానిక గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలతో పోటీ పరీక్షలకు అవసరమైన పరిజ్ఞానాన్ని సంపాదించాడు.

# మా బడికి టీచర్ కావాలి

● నావండ్గీ గ్రామస్తులు



ఎంఈఓకు వినతి పత్ర అందజేస్తున్న దృశ్యం.

బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 06): మండల పరిధిలోని నవాండ్గి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులు వుండగా, అక్కడ పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులలో ఒక్కరిని తాండూరులోని వేరే పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపించారని ఆ గ్రామ ప్రజలు తెలిపారు. గత రెండు నెలలుగా పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే వుంటున్నారని ఈ విషయమై ఎన్ని సార్లు ఫోన్ లో విద్యాశాఖ అధికారులను కోరిన స్పందించకపోవడంతో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున ఎంఈఓ విద్యా వనరుల కేంద్రం కార్యాలయానికి చేరుకొని వారికి వినతి పత్రం వారికి వినతి పత్రాన్ని సమర్పించారు. తక్షణమే బడికి టీచర్ పంపించాలని, లేని పక్షంలో మా పాఠశాల నుండి డీప్యూటేష పై వెళ్లిన ఉపాధ్యాయునీ డీప్యూటేషను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అస్ ఎంసి చైర్మన్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊటుపల్లిలో స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం. .

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య అన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని ఊటుపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి వర్షాకాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అదేవిధంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని కోరారు. నేటి కాలంలో వన సంపద తగ్గుతుండడంతో వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయని రానున్న రోజుల్లో భూతాపం పెరిగి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం చంద్రశేఖర్ రెడ్డి, రుహినా బేగం, మనోహర,చంద్ర కళ , లక్ష్మి భాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను

# ప్రతి ఒక్కరు పాటించాలి

**మొదటిపేజీ తరువాయి...**

తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని, తెలంగాణా ఉద్యమ సిదంతా కర్త అని వారి ఉద్యమ స్పూర్తిని, సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అబివృద్ధి అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా సీఎస్సీ హెల్త్ కేర్ లో ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

● సిఎస్సి హెల్త్ కేర్ జిల్లా కో–ఆర్డినేటర్ విష్ణు



కోఆర్డినేటర్ విష్ణు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సిఎస్సీ హెల్త్ కేర్ సంస్థలో పనిచేసేందుకు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు సిఎస్సి హెల్త్ కేర్ జిల్లా కోఆర్డినేటర్ విష్ణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఎంఎల్టి, డిఎంఎల్టి, బీఎస్సీ పూర్తి చేసుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది నంబర్లను సంప్రదించాలన్నారు. 8184851430, 9642160223

# బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం



బొంరాస్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 9): బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో గత పన్నెండు ఏళు ్ళగా పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి, బదిలీ పై వెళ్ళిన సత్యనారాయణ కు గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామస్థులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. గత పన్నెండు ఏళ్ళు గా గ్రామానికి ఆయన అందించిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. ఆయన స్థానంలో వచ్చిన నూతన కార్యదర్శి బాబుకు స్వాగతం పలికారు. మాసని వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ రెడ్డి, మాజీ ఎంపిటీసి టి.వెంకటయ్య, మాజీ వార్డుమెంబర్ యాలాల కిష్టయ్య, గ్రామస్థులు మల్లేష్ గౌడ్, లక్ష్మీ నారాయణ, కె.బుగ్గప్ప, బి.వెంకటయ్య, మహేందర్, అబ్దుల్లా రవి, రాములు, ఎం వెంకటయ్య, ఆర్.ముకుందం, సిహెచ్. భీమరాయుడు, మల్లేష్ యాదవ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**THE COURT OF THE MACT CUM DISTRICT JUDGE: AT MAHABUBNAGAR**
O.P. NO. 127 OF 2021
Between:
Kurva Mallamma ...Petitioner
AND
Mora Hari & others ...Respondents.

**NOTICE**

To
2. Jetta Venkatesh S/o Jetta Pentaiah, aged about major, Occ: Owner of DCM bearing No.TS07UG/7809, R/o: H. No. 2-96, Patiguda, Ragannaguda, Turkaya mjal. Abdullapurmet, Ranga Reddi Dist.

Take notice that the above O.P., field for compensation U/s: 166 of M.V. Act, 1988 against the respondent No.1 to 3 and it is posted on 20-08-2024 for your appearance in person or through an advocate in case failed to appear before this Hon' ble Court on 20-08-2024 at 10:30 A.M., otherwise the petition will be decided ex-parte.

"BY RDER OF THE COURT"
**K. SREENIVAS REDDY,**
**Advocate, Mahbubnagar.**
**Cell No. 9848314535**

# స్వచ్ఛదనం, పచ్చదనం నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే కాలె యాదయ్య



విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## స్వచ్ఛతను పచ్చదనం మనందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) ःసమాజంలో స్వచ్ఛదనం, పచ్చదనం నిరంతర ప్రక్రియాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేవెళ్లలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి పుష్కరిణి(గుండం) ఆవరణలో ఎంపీడీవో హిమబింధు సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.... పారిశుద్ధ్య కార్యక్రమాలు ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య, పచ్చదనం, స్వచ్ఛదనం, కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక మొక్క ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకుంటే ఇంటి అనుమతులు సులభతరం చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం చెప్పిందని మొక్కలు అవసరం లేని చోట నాటుకుంటూ పోతే వాటిని కొందరు తీసుకుంటూ పోతారని, అలా కాకుండా అవసరమైన చోట మాత్రమే మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి నుండి వచ్చిన నియోజకవర్గానికి సంబంధించిన 188మంది లబ్దిదారులకు మంజూరైన రూ.67లక్షల50వేలను అందజేశారు. అనంతరం చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య విద్యార్థులకు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు వసంతం, రాములు, సొసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, డీఎల్‌పీవో సతీష్, ఎంపీడీవో హిమబిందు, ఎంపీవో విఠలేశ్వర్, ఆగిరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ ప్రత్యంగిర నవరాత్రి మహోత్సవాలు..



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 06)ः మణికొండ మున్సిపల్‌లోని శ్రీ ప్రత్యంగిర నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రతి ఒక్కరు మహోత్సవాలలో పాల్గొనాలని దేవాలయ అర్చకులు డి. సాయి మహరాజ్ అన్నారు. అమ్మవారి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఈనెల 5 తేది నుండి 15వ తేది వరకు కుంకుమర్చన, లలితా పారాయణ, అతిరుద్ర పారాయణ హోమం, కాళి హృదయ పారాయణ, వీరభద్ర ఆరాధన పూజ హోమాలు, దేవి ఖడ్గ మాల శివ శక్తి హోమాలు నిర్వహిస్తామని అన్నారు. 15వ తేది రోజు అన్న ప్రసాద వితరణలు ఉంటాయని ప్రతి భక్తుడు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

# తెలంగాణ సిద్దాంత కర్త ఆచార్య జయశంకర్ : ప్రధానోపాధాయులు శ్రీనివాస వర్మ



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6): తెలంగాణ రాష్ట్రమే సాధించడమే ఊపిరిగా తన జీవితాంతం స్వరాష్ట్రంకోసం పరితపించిన మహనీయులు తెలంగాణ సిద్దాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ అని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస వర్మ కొనియాడారు. జయశంకర్ 84 జయంతిని పురస్కరించుకుని మంగళవారం కందుకూరు మండలం నేదునూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకే సాగిన ఆయన జీవితం తెలంగాణ సమాజానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం అన్నారు. ఆయన కన్న బంగారు తెలంగాణ కలలసాకారం అయిందన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. తొలిదశ మలిదశ ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు చదివి స్ఫూర్తి పొందాలని హితవుపలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేషం, సురేష్, గ్లోరి, కృష్ణ, కరుణాసాగర్, కౌసల్య, ఫిజికల్ డైరెక్టర్ అబ్దుల్లా, డా.ఎం బషీర్, విద్యార్థులు హేమలత, దీపిక, నవ్య, ధనస్సు, కార్తిక్, అఖిలేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనంను విజయవంతం చేయాలి కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఏడవ వార్డు పీ అండ్ టీ కాలనీలో క్లోరినేషన్ పనులను కార్పొరేటర్ చేయించారు. సిబ్బందితో కలిసి బస్తీ దవాఖానా వద్ద ఉన్న వాటర్‌ట్యాంక్‌ను క్లోరినేషన్ చేసి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి క్లీనింగ్‌చేయించారు. ఈ సందర భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ మేరకు ప్రజలందరూ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, నదీమ్, వార్డు అధికారి ఇమ్రాన్, కాలనీవాసులు కుతుబుద్దీన్, జాఫర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లులే చిన్నారులకు మొదటి గురువులు - కాశగూడెం అంగన్‌వాడీ టీచర్ పులికంటి గీత





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06):చిన్నారులకు తల్లులే మొదట గురువులని, తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడం మొదలు ఆరోగ్య పరరక్షణ వరకు తల్లులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాడ్గుల మండలం కాశగూడెం అంగన్‌వాడీ టీచర్ పులికంట గీత కోరారు. పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఎదుగడానికి బాలింతలంతా పోతపాలు కాకుండ తల్లిపాలు తాగించాలని, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. కాశగూడెం అంగన్‌వాడీ కేంద్రం టీచర్ పులికంటి గీత ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు తల్లపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మహిళలు, గర్భిణీలతో పాటు స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, బిడ్డల ఆరోగ్య సంరక్షణకు తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాండు, అంగన్‌వాడీ కేంద్రం ఆయా భాగ్యమ్మ , గ్రామ మహిళలు, గర్భిణీలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం అందరి బాధ్యత : జడ్పీ సిఈవో కృష్ణారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 06): సమాజంలో స్వచ్ఛదనం -పచ్చదనం రెండు నిరంతర ప్రక్రియాలని జడ్పీ సిఈవో కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని మహేశ్వరం, కేసి తండా ,మన్సాన్‌పల్లి గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వనమహోత్సవ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సిఈవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి ఒక్క మొక్క ఇంగుడు గుంత ఏర్పాటు చేసుకుంటే ఇంటి అనుమతులు సులభతరం చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. 4 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ,ప్రజలను బాగస్వాములను చేసుకుంటూ వారిని అలోచింపజేసే విధంగా ప్రణాళిక సిద్దం చేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుచేందుకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ లక్ష్మీ, ఎంపీడీవో శైలజారెడ్డి, రవిందర్‌రెడ్డిపంచాయితీ కార్యదర్శులు ,ఉపాధిహామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శంకరాపూర్‌లో అక్రమ నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీఓ







శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : శంషాబాద్ మండల పరిధిలోని శంకరాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 24లో కొందరు రియల్ వ్యాపారులు అక్రమంగా వెంచరు వేసి నిర్మాణాలు చేపడుతున్నారని సమాచారం తెలుసుకున్న శంషాబాద్ ఎంపీఓ ఉషారెడ్డి, గ్రామ సెకరెటరీతో కలిసి ఘటనా స్థలానకి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి సదరు నిర్మాణ దారులకు చట్టపరమైన నోటీసులు జారీ చేశారు. వెంటనే నిర్మాణాలు నిలిపివేయ్యాలని తెలిపారు. షరామాములే అన్న విధంగా మరలా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. ఈ 24 సర్వే నెంబరులో వున్న అసైండ్ ఇనాం భూలు బై నెంబర్లు వేసుకుని రిజిస్టేన్లు చేసుకుని ఈ నిర్మాణాలు చేపడుతున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు స్థానిక ప్రజలు ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తిట్టు వ్యవహి స్తున్నారో తెలియని విషయమని అంటున్నారు.

సూర్య



# మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ప్రొ.జయశంకర్

● విశ్వబ్రాహ్మణ సంఘం,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు


నివాళులర్పిస్తున్న సంఘ సభ్యులు, నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిన ప్రొఫెసర్.జయశంకర్ రాష్ట్ర సాధనకు కోసం చేసిన త్యాగం మరువలేనిదని పలువురు నేతలు కొనియాడారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ )సంఘం – యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు యువజన సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిన్నయ్య చారి, రాఘవేంద్ర చారి,సంఘం సభ్యులు వినోద్ చారి, కృష్ణయ్య చారి, శ్రీనివాస్ చారి,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు మాలె క్రిష్ణయ్య గౌడ్, పి ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చంద్ర లింగం, బిజెపి జిల్లా నాయకుడు గాదె మహిపాల్, అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రాములు, బీజేపీ యువ మోర్చ నాయకులు ఆంజనేయులు, జేఏసీ కన్వీనర్ గాంగ్య నాయక్, వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

● ఎంపీడీఓ పుష్పలీలకు సమ్మె నోటీస్ ఇచ్చిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, యు. బుగ్గప్ప



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః మండల కేంద్రంలో ఎంపీడీఓకు సమ్మె నోటీస్ ఇచ్చారు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్,యు. బుగ్గప్ప తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల ఈ నెల 8న సమ్మె నోటీస్ ఎంపీడీఓ సమ్మె నోటీస్ ఇచ్చారు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్,యు. బుగ్గప్ప హాజరై మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు అనేక సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తూ కనీస వేతనంగాని ఉద్యోగ భద్రత గాని పర్మినెంట్ గాని పీఎఫ్ఈ ఎస్ సౌకర్యాలు గాని ఎటువంటి నోచుకోక గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానం తీసుకొచ్చి కట్టు బానిసలుగా సమయపాల లేకుండా ఉదయం నుండి రాత్రి వరకు వెట్టి చాకిరి చేయిస్తూ ఇబ్బందుల పాలు చేశారు. ఈమధ్య కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది కానీ ఏడు నెలలు పూర్తయిన పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదు.రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాల ఫలితంగా ఈమధ్య పెండింగ్ వేతనాలు 150 కోట్లు రూపాయలు ఇవ్వడం జరిగినది కానీ కింది స్థాయిలో చాలా పంచాయతీలలో కూడా పెండింగ్ వేతనాల గ్రాంట్ రాని పరిస్థితి ఉంది తక్షణమే ఆగిపోయిన పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లించాలని జీవో నెంబర్ 51 సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శిగా నియమించాలని వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న అర్హత గల ఇతర సిబ్బందిని కూడా పర్మినెంట్ చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికీ ఇన్సూరెన్స్ ఐదు లక్షలు రూపాయలు అమలు చేయాలని దహన ఖర్చులు పదివేల రూపాయల నుండి 30 వేల రూపాయలకు పెంచాలని ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయల ప్రకటించాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 8 సమ్మె గ్రామపంచాయతీ కార్మికులందరు భారీ ఎత్తున సమ్మెను గ్రామపంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆరిఫ్,షబ్బీర్,ఆనందం, హన్మంత్,శ్యామమ్మ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో ఘనంగా సీత్లా పండుగ


అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 06) : గిరిజనులు ప్రతి ఏటా నిర్వహించే సీత్లా పండుగను మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో తండా నాయకులు ఆధ్వర్యంలో బంజరాలు వాయిద్యాల మధ్య బోనాలు ఊరెగింపుతో ముత్యాలమ్మ దేవాలయంలోని అమ్మవారికి భక్తి శ్రద్దలతో నైవేద్యాల సమర్పించి అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీత్లా బంజరా లంబాడి గిరిజనుల దేవత. సీత్ల పండుగను గిరిజనులు ఆషాడమాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత శ్రావనమాసం లో సీత్లా పండుగ జరుపుతారు. సీత్లా పండుగ ప్రకృతి ఆరాధించే సాంప్రదాయ పండుగ. పండుగ ముఖ్యంగా గొడ్డూ గోద, పిల్లాజెల్లా క్షేమంగా ఉండాలని, వానలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని గొర్రెలు, మేకలు, కోళ్ళలను సీతలదేవికి సమర్పిస్తారు. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా అమ్మవారు కాపాడుతుందని గిరిజనుల నమ్మకం. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. తాండా పెద్దలు నానావత్ రాంసింగ్ నాయక్, గుగులోత్ కిషన్ నాయక్, కారోబారుల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు అంగోత్ నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు నానావత్ భిక్కునాథ్ నాయక్, గుగులోత్ తారాసింగ్ నాయక్, విస్లావత్ రాంసింగ్ నాయక్, జితేందర్ నాయక్, బీజేపీ పార్టీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, తండా వాసులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొని బంజారాల అమ్మవారిని దర్శించుకొని బంజాలకు సీత్లా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ గోవింద్ నాయక్, విజయ్ సింగ్ నాయక్, రాము నాయక్, అంగోత్ విజయ్ నాయక్, రాకేష్ నాయక్, ఏ.వినోద్ నాయక్, రాజు నాయక్, సంతోష్ నాయక్, మహేష్ నాయక్, వి.వినోద్ నాయక్, ప్రశాంత్ నాయక్, గోపాల్ నాయక్, వేణు నాయక్, దేవ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి నైవేద్యాలు తీసుక వస్తున్న దృశ్యం.


అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తున్న దృశ్యం.

# దోమలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం

● పాల్గొన్న డిఎం అండ్ ఎచ్ఓ పల్వాన్‌కుమార్


మొక్కలు నాటుతున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06)ః స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు దోమ మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు, ఎంపీడీవో ఎచ్. మహేష్ బాబు దోమ మండల పరిధిలోని బాచుపల్లి, దోమ గ్రామాల పురవీధులను సందర్శించి వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దోమ నందు క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై పరీక్షల కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం డిఎం అండ్ హెచ్ ఓ పల్వాన్ కుమార్ చే పండ్ల మొక్కలు నాటారు. ఉప జిల్లా వైద్యాధికారి జీవరాజ్, మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు, ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు, ఎంపీఓ సోమలింగం, వైద్యాధికారులు రజిత, నిరోష, నేహా, పవిత్ర, ప్రవీణ్, సిహెచ్ఓ విజయలక్ష్మి, హెచ్ఈఓ లు ప్రభు లింగం, రేణు కుమార్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, వాణి, ఏఎన్మలు, ఆశాలు వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు నర్సింలు, రాములు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు

● మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు సమక్షంలో ప్రొఫెసర్ డాక్టర్ జయశంకర్ జన్మ దినం పురస్కరించుకొని మండల కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలతో వేసి జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ బాబు, ఎంపీ సోమలింగం, సూపరింటెండెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, టైపిస్ట్ వెంకటేశం, ఫీల్డ్ అసిస్టెంట్లు రాములు, నర్సింలు, కార్యాలయ సిబ్బంది తదితరులుతదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదానం పచ్చదనం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

● వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

● ప్రత్యేక అధికారి తాసిల్దార్ మురళీధర్ ఎంపీడీవో రామకృష్ణ నాయక్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః ప్రభుత్వం ప్రత్యాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదానం పచ్చదనం అందరు బాగా స్వాములు కావాలని ప్రత్యేక అధికారి తహసిల్దార్ మురళీధర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని స్వచ్ఛదానం పచ్చదనం మొక్కలు నాటేందుకు పరిసరాలను ఎంపీడీవో రామకృష్ణనాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లుస్వచ్ఛదానం పచ్చ దనంలో ప్రతి ఒక్కరిని మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రి ఆవరణలోస్వచ్ఛదానం పచ్చదనం అందరు భాగస్వాములు అయ్యేలా చూడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మాధురి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపుతోనే పర్యావరణ పరిరక్షణ

★అంతిరెడ్డిగూడ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే వీర్లపల్లి





నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06): పచ్చదనం పెంపుతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రజాహితాన్ని కాంక్షించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ప్రజలంతా భాగస్థులై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామంలో మంగళవారం రెండో రోజు నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పృథ్వీ ఎస్టేట్‌లో నాయకులు, వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛధనం - పచ్చదనం మహా యజ్ఞమని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. మానవాళి మనుగడకు మూలాధారమైన పర్యావరణ పరిరక్షణను కాంక్షించి ప్రతి ఒక్కరు రెండేసి మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. అంతకుముందు ప్రజా యుద్ధనౌక దివంగత గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, ,మహిళాగ్రూపుల సభ్యురాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి

★ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06): తెలంగాణ సిద్ధాంతకర్త జాతిపిత తొలి ఉద్యమ జ్యోతిగా పేరుపొందిన ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ అధ్యయనం పోరాటం అంకితభావంతో అణునిత్యం తెలంగాణ ప్రజల బాగుకోసం పనిచేసిన సామాజిక ఉద్యమ నాయకుడు అని కొనియాడారు. వరంగల్ జిల్లాలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించడం తెలంగాణ ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమం సాగడానికి ఆయన ఆలోచన విధానాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలంగాణ ప్రాంతంలోని నీళ్లు నిధులు నియామకాలు ఎక్కడెక్కడ ఏ ప్రాంతంలో ఏ సంస్థలలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంది ఏ విధంగా చేస్తే ఇక్కడి ప్రజలకు యువతకు న్యాయం జరిగే ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో సాగుతుందిని, అంశాల మీద సుదీర్ఘ అధ్యయనం చేసి ఇక్కడి ప్రజలను నాయకులను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ మహిళలు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం : కౌన్సిలర్ ఎరుకల శివకుమార్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 06): తల్లి పాలు పిల్లలకు అమృతంతో సమానమని కౌన్సిలర్ ఎరుకల శివకుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం తుక్కగూడ మున్సిపాలిటీ రావిరాలలో సిడిపివో శాంతిశ్రీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పురిట్టి బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రుపాలేనని అన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరునెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించాలని తద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి పాలతో బిడ్డకు తొలి ఆహారం .బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తల్లి పాలే ముఖ్యమని అన్నారు. తల్లి పాల వినియోగం వల్ల బిడ్డకు ఎన్నో రకాల ఉపయోగాలున్నాయని తెలిపారు. ముర్రుపాలు త్రాగడం వలన గుండె బబ్బులు,క్యాన్సర్, శ్వాసకోస,వంటి ఎలర్జీ వ్యాధులను ఎదురుక్కోనే శక్తి బిడ్డకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతాలు, భార్గవ్‌రెడ్డి, హరిత, విద్యావతి,అంగన్‌వాడి టీచార్లు పావణి, దెవమ్మ,కవిత,విజయ , మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుదల...



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 06)ః ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుదల ఉంటుందని చైర్మన్ నరేందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని 13వ వార్డు మర్రి చెట్టు అభినందన కన్స్‌ట్రెక్షన్ వద్ద మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఆద్వర్యంలో ఇంకుడు గుంతల కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా కమిషనర్ అండ్ డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విపి. గౌతమ్ (ఐఏఎస్) పాల్గొని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని నూతన భవనం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు భాద్యతగా తీసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ ప్రదీప్ కుమార్, రిజినల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మేనేజర్ శ్రీధర్, అధికారులు, కౌన్సిలర్లు, కోఅప్షన్ మెంబర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 06) : తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం మహేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈవో కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, ఎంపీడీవో శైలజారెడ్డి, ఎంపీవో రవీందర్‌రెడ్డి, ఎపిఎం సత్యనారయణ, సీనియర్ అసిస్టెంట్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బరిలో మహిపాల్‌యాదవ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) ఃకాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామానికి చెందిన మహిపాల్‌యాదవ్ చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్నట్లుగా మంగళవారం ఓ ప్రకనటలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆశీర్వదించి గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికలు ఈనెల 10న నుండి సెప్టెంబర్ 10 వరకు ఆన్‌లైన్ పద్దతిలో జరుగుతాయన్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటీల్లో కార్యకర్తలు అందరూ తనకు మద్దతుగా యువకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రోత్సమించాలని, ఆన్‌లైన్ ద్వారా తనకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో వచ్చేలా చూడాలన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

★బీజేపీ సీనియర్ నాయకులు జి.అమరేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 06): పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని బీజేపీ సీనియర్ నాయకులు గంగా పురం అమరేం దర్‌రెడ్డి అన్నారు. కందు కూరు మండలం గుమ్మడవెల్లి తండా కు చెందిన సబావత్ సునిత అనారోగ్యంతో బాధపడుతూ నగరంలో మెరుగైనా చికిత్స పొందారు. ముఖ్యమంత్రి సహాయనిధికై మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్‌ను సంప్రదించగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ సహకారంతో రూ.60 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. ఇట్టి చెక్కును మంగళవారం లబ్దిదారులకు అమరేందర్‌రెడ్డి,ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా మంత్రి జి.కిషన్‌రెడ్డికి లబ్దిదారు కృతజ్ఞులు తెలిపారు.

# నివాసాల మధ్య సెల్ టవర్ ఏర్పాటును నిలిపివేయాలని బీజేఎంసీ కమిషనర్‌కు వినతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : నివాసాల మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్‌ఫోన్ టవర్‌ను తొలగించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర కు హైదర్‌షాకోట్ గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీజేఎంసీ హైదర్‌షాకోట్ గ్రామంలోని బస్టాప్ వద్ద సెల్‌ఫోన్ టవర్‌ను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఈ టవర్‌ను తొలగించాలని గతంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టామని, అప్పట్లో కమిషనర్ స్పందించి పనులను నిలిపివేశారన్నారు. మరలా టవర్ పనులు పునః ప్రారంభమయ్యాయని, స్థానికంగా టవర్ ఏర్పాటు చేస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆందోళనకు గురయ్యారు. అంతేకాకుండా టవర్ ఏర్పాటు చేస్తున్న భవనం పురాతనమైందన్నారు. వెంటనే ట వర్ పనులను నిలిపివేయాలని కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రాన్ని ఇచ్చి సమ స్యను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, కట్ట విష్ణు, ప్రేమ్‌కుమార్, సుదర్శన్, సుర్జిత్, లక్ష్మణ్, ఆర్యకుమార్, ఎల్.విజయ్‌కుమార్, కమలాకర్ పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మండల కార్యవర్గ సమావేశం

● ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు జంగం యాదగిరి మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కొకట్ మాధవరెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యంగా మండల సమస్యలపై చర్చించి వాటిపై పలు తీర్మానాలు చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన జుంటుపల్లి,శివసాగర ప్రాజెక్టు, మరమ్మతులు చేసి రైతులకు వ్యవసాయానికి సాగునీటిని అందించాలన్నారు. తాండూరు కంది బోర్డు, మండలంలో రోడ్ల సమస్య దుర్భాగ్యస్థితిలో ఉన్నాయి. బీజేపీ పార్లమెంట్



ఎన్నికలలో యాలల్ మండలం అత్యధిక మెజార్టీ,అక్కంపల్లి గ్రామం రావడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ధైర్యంగా ఎదుర్కొనాలని తెలిపారు. స్థానిక సంస్థలో పార్టీ బలోపేతం దిశగా సర్పంచు వార్డు సభ్యులగా ఎంపీటీసీ లుగా స్థానిక యువతకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోనికి వస్తుందని తెలిపారు. పార్టీ నీ బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయ్యాలని పార్టీ మరింత ముందుకు తిసుకొని వెళ్లాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా ఎదిరించి పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్ రెడ్డి,సుదర్శన్ గౌడ్, నమ్యనాయక్, అమర్నాథ్ రెడ్డి అడ్వకేట్, అరుణ్ కుమార్,దేవనూరు మాజీ సర్పంచ్యువ నాయకుడు ఆకుల శివకుమార్, జుంటుపల్లి నారాయణరెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః తాండూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని, గ్రామపంచాయతీ,ప్రభుత్వ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు గౌతాపూర్ సెక్రెటరీ పక్రోజి, కోటబాస్ పల్లి కార్యదర్శి లాలప్ప, జయశంకర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని, ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు ఉపాధి నీరు, వస్తుందని మృతి చేసిన మహనీయుడని తెలంగాణ ఆవిర్భవ లో కీలక పాత్ర ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ రాజకీయ నాయకులు



చేసుకుంటూ జయశంకర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజప్ప గౌడ్ గౌతపూర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్



క్యాంప్‌ను ప్రారంభిస్తున్న డా. పల్వాన్‌కుమార్

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06)ః దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును జిల్లా వైద ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ పారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో క్యాన్సర్ రోగులను గుర్తించడం కోసం వికారాబాద్ జిల్లాలో ఆరు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించటకు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా మొదటి స్క్రీనింగ్ క్యాంపును దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ స్క్రీనింగ్ క్యాంపును ఇండియన్ క్యాన్సర్ సొసైటీ, మ్యాగ్న ఫౌండేషన్ , తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించారు. గ్రామాలలోని అనుమానిత క్యాన్సర్ లక్షణాలు గల వారిని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలుగుర్తించి పీహెచ్‌సిలో నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపునకు తీసుకొని రావాలి అన్నారు. ఈ స్క్రీనింగ్ క్యాంపులో సంబంధిత వైద్యులు అనుమానిత రోగి యొక్క వ్యక్తిగత చరిత్ర, కుటుంబ చరిత్ర, వైద్య రికార్డుల ఆధారంగా లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ అనుమానితులను ఉన్నత శ్రేణి (ఏం ఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి హైదరాబాద్‌ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని అన్నారు. తదనంతరం స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వగది, డెలివరీ వార్డు, డెలివరీ వార్డులో ఉండాల్సిన అత్యవసర మందులు, జనరేటర్ పి హెచ్ సి లో ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థను పరిశీలించారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే వైద్య ఆరోగ్యశాఖ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ జీవరాజు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ నేహా, డాక్టర్ నిరోషా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రజిత, మండల ప్రత్యేక అధికారిహనుమంతరావు,ఎంపీడీవో మహేష్ బాబు,రేణు కుమార్ - ఎన్ సి డి కో-ఆర్డినేటర్, విజయ లక్ష్మి - సి ఎచ్ ఓ , ప్రభు లింగం - ఏ చ్ ఈ ఓ, సూపర్వైజర్లు, వెంకటేశ్, రవి, ఏ ఎన్ ఏం లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్స్ కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

● అభినందించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్త



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు, 6): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ నాలుగో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన పోటీల్లో జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా నుంచి జి..వర్షిత - (అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ కు), జస్వర్ధన్ - (కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ ) ను స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపికయ్యారు. వీరిరువురి జిల్లా అదుపు కలెక్టర్ రాధిక గుప్త అభినందించారు.

# పోచారం మున్సిపాలిటీలో పాఠశాలలను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 06) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను, యాదద్రి పార్కు, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న జంతు కుటంబ నియంత్రణ కేంద్రాన్ని మంగళవారం మేడ్చల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సందర్శించి పరిశీలించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ ప్రాథమిక పాఠశాల, అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సందర్శించి తాగునీరు, వ ం ర ం గ ం దొ ా డ ్ల, పాఠ్యాంశాలను, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్నోజిగూడ యాదాద్రి పార్కును సందర్శించి మొక్కలను మొక్కల పెంపకం నిర్వాహణ తీరును పరిశీలించి బాగుందని కీతాబిచ్చారు. అక్కడి నుండి నారాపల్లిలో త్వరలో ప్రారంభానికి సిద్దంగా ఉన్న జంతు కుటుంబ నియంత్ర కేంద్రాన్ని పరిశీలించారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమన రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి, వర్క్ ఇన్స్‌ఫెక్టర్ సంపత్, నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి పార్కును సందర్శించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా.

# కాచవాని సింగారం ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన రెవెన్యూ అధికారులు




బెసిమెంట్ కూల్చివేతలు చేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 06) : ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామం సర్వే నంబర్ 66లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన మూడు బెస్‌మెంట్లను తహశిల్దార్ రజిని ఆదేశాలతో ఆర్ఐ సాయి రామ్ ఆధ్వర్యంలోని రెవెన్యూ అధికారులు మంగళవారం జేసీబీ సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని, నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని సాయి రామ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, విఠల్, చందు, ప్రవీణ్, రాజేష్, విఆర్ఏలు పాల్గొన్నారు.

# నేడు సదరం క్యాంప్‌కు స్లాట్‌బుక్ చేసుకోవచ్చు

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః నేడు జిల్లాలో వికలాంగులకు సదరం క్యాంపుకు మీ సేవా కేంద్రాలకు స్లాట్స్ ఇవ్వబడునని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులు ఆగస్టు 08.16., 22.29.31 మరియు సెప్టెంబర్ 12,19.26,28,30 తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్న అంగవైకల్యం, బుద్ధి మాంధ్యత, చెవుడు మూగ గల వారు దరఖాస్తుదారులు హాజరుకావాలన్నారు. వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆగస్టు, 8,14,20.22, మరియు సెప్టెంబర్ 12,17,19,24నిర్వహించే క్యాంపులకు అంగ వైకల్యం, అంధులు హాజరు కావాలన్నారు. సదరం సర్టిఫికెట్ ఇది వరకు పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితోపాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారు హాజరు కావాలన్నారు. మొత్తం 1320 మందికి ఎస్సేస్ మెంట్ చేయ బడును అని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

● నివాళులు అర్పించిన అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06)ః జిల్లా పోలీస్ కార్యాలయంలో జయశంకర్ 90వ జయంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర ఎంతో ఉందని తెలిపారు. 1934 ఆగస్ట్ 6న హన్మకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో జన్మించారు. తెలంగాణే శ్వాసగా, తెలంగాణే ధ్యాసగా, తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా బ్రతికి ఎంతోమందికి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. తొలితరం, మలితరం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ ఒకరు. రాష్ట్ర సాధనలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ పాత్ర ఎంతో ఉందని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడని, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన ప్రజలను ముందుండి నడిపించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ జోతిర్మణి, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు, ఆర్ఐ అంజాత్ పాషా, డిపిఓ సూపరింటెండ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి – ఎంపీడీఓ గీతారెడ్డి



అంగన్ వాడి కేంద్రలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ గీతారెడి తదితరులు.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 06) : స్వచ్ఛదనం పచ్ఛదనం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ గీతారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణపూర్ గ్రామంలో మంగళవారం స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ పాల్గొని ప్రాధమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, వేముల మమత మహేష్ గౌడ్, నానావత్ రూప్ సింగ్ నాయక్‌లతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు సంవృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరుగుతున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగిరథ ఏఈ అఖిల, కార్యదర్శి కవిత యాదవ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు గుర్జకుంట నర్సింహా, మాజీ ఉపసర్పంచ్‌లు వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, మహిళా అధ్యక్షురాలు పైళ్ళ లతరెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్, తాటికొండ మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

06 జీటీకే – 07 : 06 జీటీకే – 08 : ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

# నూతన తాహసిల్దార్‌కు సన్మానం



తహసిల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

బంటారం మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః నూతనంగా వచ్చిన తాహసిల్దార్ విజయ్ కుమార్ బదిలీలో భాగంగా సోమవారం దౌల్తాబాద్ మండలం నుంచి బంటారం మండలంలో బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పోచారం వెంకటేశం ఆధ్వర్యంలో మండల నాయకులు పిఎసిఎస్. వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, డైరెక్టర్ జి. రాధాకృష్ణ గౌడ్, మాల సోమవారం మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, బంటారం యాదగిరి, రొంపల్లి తలారి మల్లేశం అందరు నాయకులు కలిసి నూతన తహసిల్దార్‌ను శాలువతో సన్మానించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు సమయానికి అందుబాటులో ఉండిప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

# మొరంగ పల్లిలో స్వచ్ఛ దనం.. పచ్ఛదనం



మోమిన్‌పేట్, మేజర్ (ఆగస్టు 06)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి టి రాణి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో వాడవాడల ఇంటింటికి తిరిగిర్యాలీగా వెళ్లి అవగాహన కల్పించారు. వివిధ శాఖల సిబ్బంది ప్రజల సమన్వయంతో 5 రోజులు స్వచ్ఛ ధనం పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. విరివిగా మొక్కలునాటాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పచ్ఛదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భారతమ్మ, అంగన్వాడి కార్యకర్త జయప్రద, ఆశా వర్కర్లు జయమ్మ, యాదమ్మ, పశుసంవర్ధక శాఖ ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఔటర్ రింగురోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : శంషాబాద్ ఔటర్ రింగు రోడ్డుపై సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు దాటున్న ఒక వ్యక్తిని స్పీడుగా వస్తున్న కారు ఢీ కొట్టడంతో ఆ వ్యక్తి ఎగిరిపడి కారు అద్దంలో చిక్కుకుని ఎగిరిపడి తల మొండెం వేరుపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదం చూసిన స్థానికులు తీవ్ర భయాందోళనకు గురైయ్యారు. మృతి చెందిన వ్యక్తి శంషాబాద్ మున్సిపల్ పరిధిఓని కొత్వాల్‌గూడ గామానికి చెందిన తోట్ల అంజయ్య వయస్సు 60 సంవత్సరాలుగా పోలీసులు గుర్తించారు. అంజయ్య నాలుగు రోజుల క్రితం కొత్వాల్‌గూడ నుండి ఊట్‌పల్లి గ్రామంలోని తన తమ్ముడు పాపయ్య ఇంటికి వెళ్లాడు 05 ఆగస్టు రోజు గంటలకు పాపయ్య ఇంటి నుండి బయలుదేరి తొండుపల్లి గ్రామ పరిధిలోని ఓఆర్‌ఆర్‌పై నడుచుకుంటు రోడ్డును దాటుతుండగా తొండుపల్లి నుండి తుక్కుగూడ వైపు వెళుతున్న టీఎస్ 07ఎఫ్‌ఎల్9546 నెంబరు గల కారు డ్రైవరు అజాగ్రత్తగా నడుపి అంజయ్యను కారుతో ఢీ కొట్టడంతో అంజయ్య తల కారులో ఇరుకుని కారు అద్దం సార్పుగా వుండడంతో తలామొండెం వేరువేరుగా పడి అక్కడికక్కడే అంజయ మృతి చెందారు.



కారు డ్రైవరు పోలీసులకు సమాచామివ్వడంతో కారు డ్రైవరును అదుపులోకి తీసుకుని అంజయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

● ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 7 వ డివిజన్‌లో రూ.10 కోట్ల వ్యయంతో మూసీ నదిపై సన్‌సిటీ – చింతల్‌మెట్‌ను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను, రోడ్ డెవలెప్‌మెంట్ పనులను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా చూస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను అందించడమే తన ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర, సాగర్‌గౌడ్, సురేష్‌గౌడ్, రాందాస్, శ్రీశైలం, నదీమ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ పారిజాత



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్.

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06): ఆరో డివిజన్లోనీ శ్రీనివాసపురం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి కార్పొరేషన్ మేయర్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ ఆరవ డివిజన్ శ్రీనివాసపురం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ పారిజాత ప్రారంభించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రోడ్డు నిర్మాణ ప్రమాణాల్లో నాణ్యత ఉండేటట్లు చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, గడ్డం లింగారెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, వినీల్ గౌడ్, అధికారులు వివిధ పార్టీల నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఈసారి మంత్రివర్గంలోమాసార్ కు చోటు దక్కేల చూడు స్వామి

● శ్రీశైల మల్లికార్జున స్వామికి మొక్కులు,ముడుపులు చెల్లింపు ● కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లింగప్ప



పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః ఈ మంత్రివర్గ విస్తరణలో మా సారు(పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి)కి మంత్రి పదవి రావాలని శ్రీశైలం మల్లన్నకు మొక్కులు తీర్చుకొని ముడుపులు చెల్లించిన్నట్లు మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్ తెలిపారు. పూడూరు మండలం చన్గోముల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం మల్లికార్జున స్వామికి సన్నిధిలో గడిపి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక సేవ, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పరితపించే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఈ మంత్రివర్గం విస్తరణలో ఉన్నతమైన పదవులు దాకడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం పరితపించే వారు అని కొనియాడారు. అమెరికా పర్యటన అనంతరం జరిగే మంత్రివర్గ విస్తరణలో పదవి దక్కడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు ఒకవేళ మంత్రివర్గంలో చోటు దాక్కుకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, నవీన్ కుమార్ అఫ్జల్ ఖాన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీస్‌లను విధుల నుండి తొలగించాలి

● లంబాడి హక్కుల పోరాట సమితి – భారత ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06)ః రంగారెడ్డి జిల్లా షాద్నగర్ లో ఒక ఎస్సీ మహిళపై దాష్టికానికి పాల్పడిన ఇన్స్పెక్టర్ రాం రెడ్డీని ఐదుగురు కానిస్టేబుల్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్టం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని గోవింద్ నాయక్ తెలిపారు.



గోవింద్ నాయక్

# తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయి

● ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి

కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం కోటపల్లి మండల కేంద్రం అంగన్వాడి మూడో కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని, బిడ్డకు ముర్రుపాలు తొలి టీకా ఉంటుందని వివరించారు. ఈ పాలలో రోగ నిరోధక శక్తితో పాటు వ్యాధులను తగ్గించే గుణం బిడ్డకు చేకూరుతుందని గుర్తు చేశారు. తల్లిపాలు సులభంగా జీర్ణం కావడంతో పాటు అనేక పోషకాలు లభిస్తాయని అన్నారు. పుట్టిన బిడ్డకు ఈ పాలు ఇవ్వడం వల్ల మలబద్ధకం జీర్ణ సమస్యలు తలెత్తయని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ్యోతి, చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు.



కోటపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల నిర్దేశించి మాట్లాడుతున్న ధనలక్ష్మి

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం




బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు నర్సింలు ను సన్మానిస్తున్న విద్యార్థులు.

పరిగి మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః పరిగి మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నర్సింలు సాధారణ బదిలీల్లో భాగంగా దోమ మండలం మోత్కూరు ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులతో కలిసి వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగికి బదిలీలు సాధారణమేనని కానీ పని చేసిన కాలంలో విద్యార్థులతో ఉన్నటువంటి అనుబంధం కొంతమేర బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు జీవిత మార్గ నిర్దేశం చూపేటటువంటి ఉపాధ్యాయ వృత్తి అని అలాంటి వృత్తిలో ఉండడం అదృష్టంగా భావిస్తూ ఉండాలని ఆయన పేర్కొన్నారు. బదిలీపై ఎక్కడికి వెళ్ళినా విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు నర్సింలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి గోపాల్, పాఠశాల చైర్మన్ కట్టా లక్ష్మి, అంగన్వాడి టీచర్ సరిత, గ్రామస్తులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలి



కేజీబీవీలో మొక్కలు నాటుతున్న అధికారులు



విరివిగా మొక్కలు నాటాలని సూచిస్తున్న అధికారులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొదించేందుకు కృషి చేయాలని కుల్కచర్ల మండల ప్రత్యేక అధికారి మొలుగూరి వెంకయ్య, తహసీల్దార్ మురళీధర్, ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ విద్యాలయం, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కెజిబివి ప్రత్యేక అధికారిణి దేవి కిషన్ నాయక్, గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహం వార్డెన్ సుందర్ రాజు, విద్యార్థులు, విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మానవ జాతికి మొక్కలే ఆధారమన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మంచి విద్యను అందించడం జరుగుతుందని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో సిబ్బంది, విద్యార్థులు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు కోసం విద్యార్థుల ఆందోళన

● బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారి



నిరసన తెలుపుతున్న విద్యార్థులు

యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః మండలం పరిధిలోని జుంటుపల్లి పగిడిపల్లి అక్కంపల్లి చెన్నారం ఈ గ్రామాల మీదుగా కొడంగల్ నియోజకవర్గం నాగారం, రుద్రారం ఒకే బస్సు నడుస్తుంది అది సమయానికి బస్సులు నడపాలని విద్యార్థులు బిసి సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారి ఆధ్వర్యంలో తాండూర్ ఆర్టీసీ బస్సు డిపో ముందు విద్యార్థులు ఆందోళన చేపట్టారు. వీరికి బీసీ సంఘం నాయకులు నాయకులు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి పట్టణానికి కళాశాలలు, పాఠశాలలకు వచ్చే విద్యార్థులు సమయానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడంతో ప్రమాదాలు జరగుతున్నాయన్నారు. పాఠశాలలు,కళాశాలలకు ఆలస్యంగా వస్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, బస్సులు లేకపోతే ఎలా ప్రశ్నించారు.ఆర్టీసీ మేనేజర్ సురేష్ కుమార్ తో మాట్లాడారు. బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం కార్యదర్శి ప్రసాద్ గౌడ్ నరేష్ అశోక్ అభిలాష్ మహేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపీఓ కరీం

● సొంత డబ్బుతో పంచాయతీ కార్మికులకు పోస్టల్ ఇన్సూరెన్స్ అందజేత



ఇన్సూరెన్స్ చేయిస్తున్న ఎంపీఓ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)కుల్కచర్ల మండల ఎంపీఓ, ముజాహిద్ పూర్ స్పెషల్ ఆఫీసర్ కరీం మానవత్వం చాటుకున్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు పోస్టల్ టాటా పదిలక్షల ఇన్సూరెన్స్ సొంత డబ్బుతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో ఉన్న ప్రతి ఒక్క పంచాయతీ కార్మికుడు ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి ఇన్సూరెన్స్ సేవల ద్వారా భవిష్యత్తులో కుటుంబాలకు భారం కాకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ...మాపై ఉన్న ప్రేమ, పనితత్వాన్ని గుర్తించి మానవత దృక్పథంతో ఇన్సూరెన్స్ చేయించిన ఎంపీ ఓ కరీంకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

★20వ డివిజన్ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఆగస్టు 06): రెండవ రోజు 20వ డివిజన్లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత ప్రతి ఒకరి బాధ్యతని కాలనీవాస్తులకు అవగాహన వచ్చేటట్లు ర్యాలీతో స్థానిక కార్పొరేటర్ మద్ది రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో రెండో రోజు 20వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మద్దీర్ సబితా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలు పరిశుభ్రత ఉంచుకోవాలని ర్యాలీతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కాలనీ వాసులు కూడా ఎప్పుడు తమ ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా చెత్తాచెదారంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలలి,దోమల బారిన పడవలసి వస్తే డెంగ్యూ మలేరియా లాంటి జబ్బులు వస్తాయి కాబట్టి ఎప్పుడు మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డులో ఉన్న మిషన్ భగీరథను సందర్శించారు. తాగునీరు వర్షపునీటి సంరక్షణ అనేది వివిధ ప్రయోజనాల కోసం వర్షపునీటిని సేకరించడం, నిల్వ చేయడం, ఉపయోగించడం, శుభ్రం చేసుకోవడం, తాగడం వంటి వివిధ అవసరాల కోసం వర్షపునీటి సంరక్షణ వ్యవస్థలు నీటి కరొాత కరువులను సమర్థ వంతంగా విలువైన పరిష్కారాలుగా ఉంటాయన్నారు. మున్సిపాలిటీ నీటి సరఫరాపై ఆధారపడటం తగ్గుతుందని, అన్ని కంటే ఎక్కువ నీటిని ఆదా చేయడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మంజుల, వాటర్ సూపర్ వైజర్ లక్ష్మణ్, వివిధ వార్డులకు సంబంధించిన వాటర్‌లైన్ మెన్‌లు, సానిటేషన్ సూపర్‌వైజర్లు, వర్కర్లు ఆర్పీ సోని , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ వార్డులో మంచినీటి ట్యాంకర్ శుభ్రం చేయించిన కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ వార్డు బైరాగిగూడ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. కాగా మంచినీటి ట్యాంకులు, పరిసరాలను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వే శారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పరిశుభ్రత ఉండకపోవడం వల్ల అంటువ్యాధులు విపరీతంగా వస్తున్నాయన్నారు. కావున ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి యోగేష్, రామాంజనేయులు, సిబ్బంది పూలపల్లి సంజీవ్‌రెడ్డి, అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఉద్యమానికి అయినా మేధావులే పునాదులు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06): తెలంగాణ వాసులు స్వేచ్ఛ గాలులు పిల్చుడానికి తెలంగాణ ఆవశ్యకత గురించి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఢిల్లీ నుంచి విదేశాలకు తెలంగాణ వాదానికి పునాదిగా నిలిచిన మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని స్థానిక బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ప్రసాదు తెలిపారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.... ప్రొఫెసర్ జయశంకర్ గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి ఒక్కరిలో తెలంగాణ ఆవశ్యకతను నింపిన గురువు అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు లక్ష్యాలు నెరవేర్చడంలో నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాన్ని సమన్వయ పరుస్తూ తెలుగు లెక్చరర్ డాక్టర్ అగ్రహారం ఛాందోజి రావు, అధ్యాపకులు డాక్టర్ రాజకుమార్, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ నరసింహ రాజ్,జయశంకర్ సార్ జీవిత విశేషాలు గురించి ఉపన్యాసించగా విద్యార్థులు అంబేద్కర్ మానస శ్రీనివాస్ జయశంకర్ సార్ సేవలను వారి వారి ఆదర్శాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యక్తులను డాక్టర్ కరుణామయి, డాక్టర్ రేవతి, డాక్టర్ జ్యోతి వెంకన్న, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

-యువనాయకుడు పెద్దోళ్ల దయాకర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) ః ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని యువనాయకుడు పెద్దోళ్ల దయాకర్ అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను, పాఠశాలకు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులను మంగళవారం గ్రామస్థులతో కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రపంచంలో ఉన్న అన్ని వృత్తులకు మూలాధారం ఉపాధ్యాయులేనని కొనియాడారు. ఉపాధ్యాయుల విద్యాభోదనతో విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయులు, పాఠశాలలు మధుర జ్ఞాపకాలుగా మిగిలి ఉంటాయన్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు, గ్రామస్థులు ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమవుతుందన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులేనన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల శ్రేయస్సుకు తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామన్నారు. పాఠశాలకు అన్ని రకాల సహకారాన్ని అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మహేందర్, ప్రభాకర్,గ్రామస్థులు, యువకులు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ డిక్లరేషన్‌కు అనుకూలంగా నిధులు కేటాయించాలి

-ఎస్సీమోర్చా జిల్లా కార్యదర్శి అరేపల్లి ఆశోక్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) ఃకాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్లలో జరిగిన ఎస్సీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన ప్రధాన హామీలు అంబేద్కర్ అభయహస్తం, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, షెడ్యూల్ సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునర్‌నిర్మాణం నాటి అంశాలకు బడ్జెట్‌లో నిధులను కేటాయించకపోవడాని నిరసిస్తూ చేవెళ్ల మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఎస్సీమోర్చా జిల్లా కార్యదర్శి అరేపల్లి ఆశోక్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

# ఘనంగా ఫోటొ, వీడియోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 06): ప్రపంచ ఫోట్రోగఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఫోటో, వీడయో గ్రాఫర్లు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శంషాబాద్ సమీపంలోని తొండుపల్లి ఎమ్‌ఎస్ గార్డెన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీనియర్ ఫోటొగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమనగల్లు మండల ఫోటొ, వీడియోగ్రాఫర్ల అసోసయేషన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాల అనుభవం కలిగిన ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన బాసిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి సీనియర్ ఫోటోగ్రాఫర్ పురస్కారంతో సత్కరించి షీల్డ్‌ను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా అసోసియేషన్ మండల అధ్యక్షులు కాడిగే సత్యం, ప్రధాన కార్యదర్శి జావేద్, కోశాధికారి వెంకటేష్ లకు షీల్డ్ లు అందజేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫోటొ, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు దుడ్డు శ్రీశైలం యాదవ్, సభ్యులు మాడ్గుల గిరి, రాజు, శ్రీకాంత్, కాలే శివ, నర్సింహ్మా, తిరుపతి, లింగాల శివలింగంగౌడు, శేఖర్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికై అహర్నిషలు పాటుపడ్డ గొప్ప నేత గద్దర్

- ఆమనగల్లులో ఘనంగా ప్రజాయుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరై గద్దర్ పోరాటపఠిమను వివరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 06): అనునిత్యం పేదల అభ్యున్నతికి పరితపించిన గొప్ప నాయకులు దివంగత గద్దర్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొనియాడారు.తన ఆటా, పాటలతో సమైఖ్యవాద పాలకుల అణిచివేతలను ఎండగట్టి తెలంగాణ మలిదశ ఉధ్యమానికి ఊపిరిపోసి ప్రజాయుద్ధనౌకగా పేరుగాంచిన గద్దర్ ఆశయసాధనకై యువత నడుంబిగించాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఎదుట శ్రీశైలం-హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివిధ గ్రామాల నాయకులతో కలిసి హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గద్దర్‌ను స్మరిస్తూ కళాకారుల ఆటా పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి గద్దర్ చేసిన సేవలను గుర్తుచేశారు. గద్దర్ తన ఆటా, పాటలతో సమాజాన్ని చైతన్యం చేశారని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగి బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, తలకొండపల్లి మాజీ ఎంపిపి లక్ష్మిదేవి రఘురాములు, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము, ప్రజాసంఘాల నాయకులు జి. సుధాకర్,విఠాయిపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలుప్రజాపతి, పోలెపల్లి మాజీ సర్పంచ్ బాల్‌రాం, మాజీ ఉపసర్పంచ్ అంజన్‌రెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల మానయ్య, జంతుక యాదయ్య , పులికంటి పెద్ద మైసయ్య, ఖలీల్ , ఖాదర్, విజయ్, కృష్ణనాయక్, పూసల సత్యం, అంజయ్య, మోహిన్, నర్సింహ్మా, మహేష్ వివిధ గ్రామాల ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలకు -అధికార' బలం

● అది మావాళ్లదే.. వదిలెయ్యండి

● అక్రమ నిర్మాణాలకు బాసటగా మాజీ రిటైర్డ్ కమిషనర్ రాములు ● ఇదే అవకాశంగా వార్డుల వారీగా దోపిడీలు

● నోటీసులతో వదిలేస్తున్న అధికారులు ● అక్రమ నిర్మాణాలపై కానరాని టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు


మాజీ రిటైర్డ్ కమిషనర్ వి.రాములు

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 6) :దొరికితే దొంగ.. లేకుంటే దొరే.. అన్నట్టుంది గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని టౌన్ ప్లానింగ్ శాఖ అధికారుల తీరు. అక్రమ నిర్మాణాల్లో మాజీ రిటైర్డ్ కమిషనర్ వి.రాములు, పలువురు కౌన్సిలర్ల జోక్యం పెదరగడంతో... ఇదే సాకుగా టౌన్ ప్లానింగ్ శాఖలో దోపిడీ మితిమీరిపోయింది. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని టౌన్ ప్లానింగ్ శాఖలో సగానికిపైనే అక్రమ నిర్మాణాలున్నా.. అవి హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయని చెప్పడం టౌన్ ప్లానింగ్ అధికారులకు అలవాటయిపోయింది. మాజీ పురపాలక సంఘం రిటైర్డ్ కమిషనర్ స్థాయి అధికారులు రంగంలోకి దిగి అక్రమ నిర్మాణాలపై వసూళ్లు చేయడం తప్ప శాఖాపరంగా అక్రమాలను గుర్తించి చర్యలు తీసుకున్న దాఖలాలు గుండ్లపోచంపల్లిలో మచ్చుకు ఒక్కటైనా లేదంటే ఆశ్చర్యం కలగక మానదు.%ఎ%ఆఖరికి నోటీసులు ఇవ్వడానికి కూడా


గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు

వెనకాడుతున్నట్లు విమర్శలొస్తున్నాయి. ఒకవేళ నోటీసులు ఇచ్చినా.. ఆ సమాచారం ఎవ్వరికీ తెలియనివ్వకపోవడం చూస్తే... టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు ఎలా ఉందో తేటతెల్లమవుతోంది. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాల విషయంలో క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు మాజీ రిటైర్డ్ కమిషనర్ వి.రాములు ఆదేశాల ప్రకారం అక్రమ నిర్మాణదారుల నుంచి భారీగా దండుకుని వాటిని గాలికొదిలేసారన్న విమర్శలు గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో జోరుగా వినిపిస్తున్నాయి. అప్పటినుండీ గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే గుండ్లపోచంపల్లిలో కుప్పలు తెప్పలుగా ఆక్రమనిర్మాణాలు పెరిగిపోయాయి. ఏ సందులో చూసినా.. నాలుగు నుండి ఐదు అంతస్తులతో గాలిమేడలు కట్టేస్తున్నారు. తెల్లారి లేస్తే.. ఆయా కౌన్సిలర్ వార్డు పరిధిలోని టౌన్ ప్లానింగ్ సిబ్బంది వీటి చుట్టూనే తిరుగుతుంటారు. అయితే.. ఆ అక్రమాలు మావరకూ రావని చెప్పడం తప్ప,



క్షేత్రస్థాయి పరిశీలన చేసి, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న పరిస్థితి టౌన్ ప్లానింగ్ అధికారులు చేయడం లేదు. దీంతో గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో వందల నిర్మాణాలు.. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. మొత్తం అక్రమాలు
ఎన్నున్నాయో నిగ్గు తెలుస్తామని అధికారులు చెప్పుకొస్తున్నారు. కానీ ఏ ఒక్క ఆక్రమణపై కూడా వీళ్ళు చర్యలు తీసుకున్న దాఖలాలైతే లేవనే చెప్పాలి. పత్రికల్లో కథనాలొస్తాయి... జనం నుండి ఫిర్యాదులు వస్తాయి... అయినా వాళ్ళకి పట్టదు. మేం చూసుకుంటాం అంటూ మోకాలడ్డే నాయకులూ, మీకు ఆడిగినంతా ఇస్తామంటూ... లంచాలు కుమ్మరించే ఆక్రమార్కులూ ఉన్నంత వరకూ... గుండ్లపోచంపల్లిలో ఈ గాలిమేడలు, అక్రమ నిర్మాణాలు సాగుతూనే ఉంటాయన్న విమర్శలు సోమవారం సూర్య దినపత్రికలో వచ్చిన కథనంతో హాట్ టాపిక్ గా మారాయి. అధికారుల నిర్లక్ష్యానికి తోడు.. పలువురు కౌన్సిలర్లు వారి వారి ఇలాకాలలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది.

**అధికార పార్టీ బడా నేతల దృష్టిలో ఉందా లేదా :**

పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డులలో అత్యంత ఎక్కువగా సాగుతున్న అక్రమ నిర్మాణాలకు కౌన్సిలర్లు అండగా నిలుస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. పలుచోట్ల నిబంధనలు అతిక్రమించిన బహుళ అంతస్తు భవనాల వద్దకు వెళ్లి చర్యలకు ఉపక్రమిస్తున్న అధికారులకు మాజీ రిటైర్డ్ కమిషనర్ వి.రాములు ఆ నిర్మాణం మా వాళ్లవేనని వీటి జోలికి రావద్దు అంటూ హుకుం జారీ చేసినట్లు తెలిసింది. అయితే.. ఈ వ్యవహారాల్లో అధికారులను పక్కనపెట్టి.. గతంలో కొందరు కౌన్సిలర్లు నేరుగా రంగంలోకి దిగి దోపిడీకి తెరలేపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతస్తుకు రూ.లక్షల వరకు వసూళ్ళు చేసిన్నట్లు సమాచారం. దీనికి కొందరు వార్డు స్థాయి బిల్ కలెక్టర్లను వినియోగించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ దోపిడీలపై అధికార పార్టీ బడా నేతల దృష్టిలో ఉందా లేదా అన్నది పక్కన పెడితే... వారికి తెలియకుండానే ఇలాంటి దోపిడీకి తెగబడే సాహసం చేస్తారా..? అన్న ప్రశ్నలు జనంలో తలెత్తుతున్నాయి. మరి.. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఇతర ప్రధాన నేతల దృష్టిలో లేకపోతే.. ఇలాంటి అక్రమ చర్యలకు ఆదిలోనే వారు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని పరువురు పేర్కొంటున్నారు.



## నూతన ఎస్ఐగా జి.వి.సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 9): కొడంగల్ నూతన ఎస్ఐగా జి.వి.సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన భరత్‌కుమార్‌రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో వికారాబాద్ నుంచి వచ్చిన జి.వి.సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మండలంలో ప్రజలందరికి అందుబాటులో ఉంటూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్‌గా రాజేందర్ రెడ్డికి ప్రమోషన్


రాజేందర్ రెడ్డికి బ్యాచ్‌ను అందజేస్తున్న ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06)ః యలాల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ రెడ్డికి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నారాయణ రెడ్డి చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్‌గా బ్యాచును అందుకున్నారు. దీంతో హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి ఎస్పికి కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టుబడ్డ పేకాట రాయుళ్ల

● **11** మంది అరెస్టు, **89** వేలు స్వాదీనం

● ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి


పట్టుబడ్డవ్యక్తులు వీరే

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ గ్రామ సమీపంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన 11 మంది పేకాటరాయుళ్లు పట్టుబడ్డట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. వారి నుండి 89 వేల రూపాయలు రెండు పేకాట్ల కార్డులను స్వాధీనం చేసుకుని, పేకాట ఆడుతున్న 11 మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## వివోఏ ను వేధించిన సిసి మోహన్‌పై కేసు నమోదు

● వివరాలు వెల్లడించిన ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్


ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

ధారూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః మండల పరిధిలోని తరిగోపుల గ్రామానికి చెందిన షేక్ రేష్మ (20) తండ్రి బాబా, విలేజ్ ఆఫీస్ అసిస్టెంట్ (విఓఎ)ను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ పేర్కొన్నారు. తరిగోపుల గ్రామానికి గత 9 సంవత్సరాలుగా విఓఎగా పనిచేస్తున్న వీఓఎను గత పది నెలల క్రితం తరిగొప్పుల గ్రామానికి సీసీగా వచ్చిన మోహన్ (40) వేదించినట్లు ఎస్ఐ తెలిపారు. భర్త లేని మహిళ అని అవకాశంగా తీసుకొని, ఉద్యోగరీత్యా పలు సందర్భాలలో పలు రకాలుగా శారీరకంగా మానసికంగా వేధించినట్లు తెలిపారు. అయితే రేష్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# భాజపా మండల కార్యవర్గ సమావేశం


సమావేశంలో పాల్గొన్న నాయకులు

పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 06)ః రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా నాయకులు ప్రతి గ్రామపంచాయతీ నుండి పోటీ చేసి అధిక సంఖ్యలో గెలుపొందాలని మండల అధ్యక్షులు రాఘవేందర్,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామ పరిధిలో గల ఓ వ్యవసాయ క్షేత్రంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని మండిపడ్డారు. భాజపా నాయకుల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, బీజేవైఎం రాజు, మాజీ మండల అధ్యక్షులు అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, మాణిక్యం, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, రవి ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, నాయకులు రాజేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి





మొయినాబాద్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహోజ్ఞాని ఉద్యమ స్ఫూర్తిప్రదాత తెలంగాణ సిద్ధాంతకర్త అచార్య కొత్తపల్లి జయశంకర్ అని టిఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు ప్రొఫెసర్ జయశంకర్ 90 వ జయంతి వేడుకలు మంగళవారం విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ చారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి మండల విశ్వకర్మ అధ్యక్షులు సంతోష్ చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర ఎంతో గాన ఉందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఎంతగానో ఉపయోగపడిందని వారు అన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, అజిత్ నగర్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ అధ్యక్షులు సంతోష్ చారి, వడ్ల నరసింహ చారి, మాజీ అధ్యక్షులు కృష్ణమాచారి ఉపాధ్యక్షులు రాజగోపాల్, కార్యదర్శులు వెంకటేష్ చారి, రమేష్ చారి, మాజీ సర్పంచ్ భాస్కర్ చారి, శ్రీనివాస చారి,చిన్నయ్య చారి, అడ్వకేట్ సురేందర్ గౌడ్, కొండూరు వెంకటేశ్వర శర్మ, నాగరాజు సాగర్ , జీనుకుంట జనార్ధన్, మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగులు,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జురిసిడిక్షన్ స్థాయి తగ్గింపుపై బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 06): జూనియర్ సివిల్ జడ్జ్‌కోర్టులో జురిసిడిక్షన్ స్థాయి 20లక్షలు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం దానిని 10లక్షలకు తగ్గించడాన్ని ఆమనగల్లు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చట్టసభలలో చేసిన సవరణను ఉపసంహరించుకొని యధావిధిగా జూనియర్ సివిల్ జడ్జ్‌కోర్టు స్థాయిని 20 లక్షలకు ఉంచాలని కోరుతూ మంగళవారం ఆమనగల్లు తహసీల్దార్ సి.హెచ్.లలితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఎఅధ్యక్షులు మల్లెపల్లి జగన్, సీనియర్ న్యాయవాది అందెకార్ యాదిలాల్ మాట్లాడుతూ జురిసిడిక్షన్ స్థాయి యధావిధిగా కొనసాగించాలని ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేస్తూ కందుకూరు ఆర్డీవోకు, ఆమనగల్లు తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు అందెకార్ యాదిలాల్, జాయింట్ సెక్రెటరీ ఏర్పుల రామకృష్ణ, కోశాధికారి మధు, లైబ్రేరియన్ శేఖర్, న్యాయవాదులు కొప్పు కృష్ణ,, మల్లేష్,, గణేష్,, సంతోష్‌కుమార్, దేవేందర్, జగన్‌గౌడ్, సర్దార్, ఎర్రవోలు శేఖర్, బిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుగుంట్ల జంగయ్య అనారోగ్యంతో మృతి

**- కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు - మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్**

**- ఆయన ప్రార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



యాచారం మేజర్ న్యూస్ ( ఆగస్టు 06): మండల పరిధిలో మాల్ గ్రామానికి చెందిన గుడు గుడుకుంట్ల జంగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ, మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్, సానుభూతి తెలిపారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అభిప్రాయపడ్డారు. పార్టీలు ఏ పని చెప్పిన మొక్కవోని దీక్షతో పనిచేశాడని గుర్తు చేస్తారు. జంగయ్య నిరంతరం మేస్త్రి పని చేసి తన కుటుంబాన్ని పోషించేవాడు. ప్రభుత్వం సంబంధించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల జాంగిర్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలయ్య పాల్గొన్నారు.

# 7వ డివిజన్లో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం




బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ లోని ఏడవ డివిజన్ టీచర్స్ కాలనీలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ శుభ్రం చేశారు.అనంతరం కార్పొరేషన్ మేయర్ పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు... పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు.అందరూ ఆరోగ్యంగా జీవిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, కాలనీ వాసులు, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, గడ్డం లింగారెడ్డి, వినీల్ గౌడ్, ప్రియాంక, అధికారులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 06): తెలంగాణ జాతిపిత, తెలంగాణ మలిదశ ఉధ్యమ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ కమీషనర్, ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ మలిదశ ఉధ్యమానికి జయశంకర్ సార్ చేసిన దిశా నిర్ధేశాన్ని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటిలోని మొత్తం 24 ఓహోచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులకు గాను 6 ట్యాంకులలో సిబ్బంది క్లోరినేషన్ చేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వసంత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (ఆగస్టు 06) : ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొంతం యాదిరెడ్డి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు.ఆయన ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తి మాలో ఎప్పటికీ ఉంటుందని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెరవేరుతుందనే నమ్మకం తమలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఆర్గనైజర్ కారింగుల నరేందర్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీసు అకాడమీలో జయశంకర్ 89 వ జయంతి ఉత్సవాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : తెలంగాణ పోలీసు అకాడమీలో కొత్తపల్లి జయశంకర్ 89 వ జయంతిని అధికారులు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అకాడమీ జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్ మాట్లాడుతూ.. జయశంకర్ గొప్ప దిగ్గజ నాయకుడని, ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధికారులు డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, అసిస్టెంట్‌డైరెక్టర్లు సుదర్శన్, కేవీఆర్ కె.ప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమణ, భూపాల్, వీ.శ్రీనివాస్, శ్రీదేవి, ఇండోర్, ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్సులను పునరుద్ధరించాలి

**ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ డిపో మేనేజర్ రాజేష్ కు వినతిపత్రం అందజేత**



యాచారం మేజర్ న్యూస్ ( ఆగస్టు 06) కరోనా నుంచి గ్రామీణ ప్రాం తాల కూ రద్దు చేసిన బస్సులు పున: ప్రాంభించాలనీ... తాడి పర్తి ఉమేన్స్ కాలేజ్ పోవు బస్సు ఇ బ్ర వీ ం వ ట్నం వరకు నడుపు తున్నారు . ఆ బస్సు తాడిపర్తి- ఉమేన్స్ కాలేజ్ , తటిపర్తి వరకు పున : ప్రారంభించాలని ... ఇబ్రహీంపట్నం %=జ% అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మల్కిజ్ గూడ మాజీ ఉప సర్పంచ్ నరేష్ , %భ=+% ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి. రవిందర్ గుప్త మాట్లాడుతూ... గతంలో యాచారం కందుకుర్, మరియు తత ఇబ్రహీంపట్నం తటిపర్తి గ్రామానికి వచ్చే 7%ూవీ 12, 2:45ూవీ, 4:30ూవీ% మీర్ ఖాన్ పేట , మేడిపల్లి నైట్ హాల్ట్ బస్సు లు పున: ప్రారంభించాలి. గ్రామీణ ప్రాంతాలకూ వచ్చే బస్సులు రద్దు చేసి మాల్ హైదరాబాద్ నడుపుతున్నారు. కావున బస్సులు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# వరద భాధితుల కోసం విరాళాల సేకరణ



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (ఆగస్టు 04) : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తుర్కయంజాల్ మున్సిపాలిటీ సమితి ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని వాయినాడు వరద బాధితుల కోసం విరాళాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ భారత కమ్యునిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు లో భాగంగా కేరళ రాష్ట్రంలో వయనాడ్ ప్రాంత వరద బాధిత ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.తుర్కయంజాల్ లో స్థానిక ప్రజల నుండి షాప్ లు, చిన్న చిన్న వ్యాపార కేంద్రాల నుండి వారికి తోచినంత డబ్బులు సేకరణ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి.శివకుమార్, శ్రీకాంత్, సుందరమ్మ, లక్ష్మి, బోడి, గండికోట శివ, దీప్లా నాయక్, కోట్య, నాగేశ్వర్, ఆటో యూనియన్ నాయకులు చెక్క యాదగిరి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాహనం వేలంపాట

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 6) :నేడు చేవెళ్ల ప్రొహిబిషన్-ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 10:30గంటలకు వాహనం వేలం పాట వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీలత మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఒక కేసులో పట్టుబడిన ద్విచక్రవాహనం(స్కూటర్) వేలం వేయనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల వారు వేలం పాటలో పాల్గొని వాహనం దక్కించుకోవాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్థులు కావాలి

★రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రజలంతా పాల్గొని విరివిగా మొక్కలు నాటాలి

★మొక్కల పెంపకంపైనే మానవాళి మనుగడ ఆధారడి వుంద : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 06):పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్థులు కావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పచ్చదనం, పరిశుభ్రత పెంపుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యాతనిచ్చి ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామపంచాయతి గ్రామంలో మంగళవారం ఎంపిడిఓ కుసుమమాధూరి ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఎంపిడిఓ కుసుమమాధూరి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో తాగునీటి ట్యాంకులను క్లోరినైజేషన్ చేయించారు. అనంతరం చింతలపల్లి గ్రామంలో మిషన్ భగీరధ నీటి సరఫరా, నీటి శాతాన్ని ఆమె పరిశీలించారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటడమే కాదు నాటిన ప్రతిమొక్కను సంరక్షించేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్క సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతో పాటు ప్రజలంతా భాగస్థులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొప్పు మంజులయాదయ్య, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల మానయ్య, కాలె మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఖాదర్, ఎంపిడిఓ కుసుమమాధూరి, తహసీల్దార్ సి.హెచ్ లలిత, అటవిశాఖ బీట్ ఆఫీసర్ రాఘవేందర్, యం.పి.ఓ మాధవి, ఏ.పి.ఓ మాధవరెడ్డి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ శరత్, వాగ్దేవీ, ఎ.పి.యం వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ రెడ్డి, ఆర్.ఐ చెన్నకేశవులు, నాయకులు జగన్, విజయ్‌రాథోడ్, విజయ్, శ్రీశైలం, మహేష్, రేషన్‌షాపు డీలర్ అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



షాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్ట్ 06) :చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య మరియు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్గంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి చేవెళ్ల నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో( సీఎం రిలీఫ్ ఫండ్) ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. షాబాద్ మండలానికి గాను మొత్తం 33 మంది లబ్ధిదారులకు రూ..12,44,000 /- (పన్నెండు లక్షల నలభై నాలుగు వేల రూపాయలు) సంబంధిత బాధితులకు మరియు వారి కుటుంబాలకు చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు మహమ్మద్ ఖాజామియా, రవీందర్ నాయక్, మహేందర్ గౌడ్,శేఖర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీలు వెంకట్ రెడ్డి ,కుమ్మరి చెన్నయ్య, నాయకులు చేవెళ్ల స్వామి,గౌరీశ్వర్, సుభాష్ రెడ్డి, కిషోర్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, అంజనేయులు, మహమ్మద్అహ్మద్ జానీ, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాస్, రవీందర్ యాదవ్, యాదయ్య పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతులకు కృషి

## రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి




తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఆగస్టు 06) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో గల వార్డులలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడలో గల అన్ని వార్డులలో చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రాం రెడ్డి కొత్తగా ఏర్పడిన అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు తప్పకుండా కృషి చేస్తామన్నారు. 19, 22వ వార్డులలో కాలనీల ప్రజలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, భవిష్యత్తులో అవి మనల్ని కాపాడుతాయన్నారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంలో నిర్మూలించేందుకు అందరూ కలిసి రావాలన్నారు. 22వ వార్డులోని మైనార్టీ పాఠశాల విద్యార్థులతో సమావేశమై పలు సూచనలు చేశారు. అనంతరం టీచర్స్ కాలనీలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అమరేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లు, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, డి.ఇ సత్యనారాయణ, ఏ. ఇ భిక్షపతి, ఆర్. ఓ శ్రీనివాసులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఇ.ఇ హరీష్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ పట్టణ ఓలా షోరూంలో ఘరానా మోసం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 06) : శంషాబాద్ పట్టణంలోని ప్రముఖ ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూంలో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. ఇక్కడ పనిచేస్తున్న షోరూం మేనేజరు వర్మ కస్టమర్ల దగర నుండి బండ్లు బుక్ చేసుకుని వారి దగ్గర ఒకొక్కరి వద్ద దాదాపు లక్ష రూపాయలు కట్టించుకుని పరారైయాడు. బాదితులు ఓలా యాజమాన్యాన్ని అడిగితే మాకు సంబందంలేదు ఆయన పర్సనల్ అకౌంటులోకి అమౌంటు పంచారని ప్రశ్నిస్తున్నారు. కొందరి వద్ద నగదు కట్టించుకుని ఫేక్ రిస్టులు ఇచ్చి పరారైయారు. ఓలా యాజమాన్యం పటించుకోకుండ మోసం చేస్తుందన్నారు. బాదితులు శంషాబాద్ ఓలా షోరూం వద్ద ధర్నా నిర్వహించారు. షోరూంపై పోలీస్టేషన్లో ఫిర్యాదు చేస్తామని అన్నారు. మా డబ్బులు మాకు ఇపించే వరకు ఓలా షోరూం యాజమాన్యంపై పోరాడుతామని బాదితులు తెలిపారు. మేనేజరు వర్మ బాదితులకు యాజమాన్యమే న్యాయం చేయాలని అన్నారు.

# కాంగ్రెస్‌ది దళిత వ్యతిరేక ప్రభుత్వం

## – ఎస్సీమోర్చ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06) : రాష్ట్రంలో పోలీసుల దమనకాండ నడుస్తుందని, కాంగ్రెస్‌ది దళిత వ్యతిరేక ప్రభుత్వమని ఎస్సీమోర్చ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. షాద్‌నగర్ పోలీసుల దాడిలో గాయపడిన సునీత అనే మహిళకు కార్పోరేట్‌వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన పోలీసులను సస్పెండ్‌చేస్తే చాలదని, డిస్మిస్ చేసి తీరాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూస్తుందని, కాంగ్రెస్ హయాంలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వ తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీమోర్చ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాష, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, పురుషోత్తం, మనోహర్, రమేష్, నరేందర్, జ్ఞానేశ్వర్, ఎంకనోళ్ల వెంకటేష్, ప్యాట అశోక్, నర్సింహా, చెట్ల వెంకటేష్, హరిబూషణ్, పాల్గొన్నారు.

# పెళ్లికి దాచుకున్న బంగారాన్ని కాజేస్తే పెళ్లి ఎలా చేస్తారు.?

## – నాగేందర్, రేణుకను పరామర్శించిన నేతలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 06): పెళ్లికి దాచుకున్న బంగారాన్ని కాజేస్తే పెళ్లి ఎలా చేస్తారని? నగలు, నగదు పోతే ఆ విషయాన్ని గుర్తించాల్సిన బాధ్యత పోలీసులపై ఉండదా? అని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కోఆర్డీనేటర్ రఘు అన్నారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన నాగేందర్ తన చెల్లి పెళ్లి చేసేందుకు 24తులాల బంగారం, రూ. 2లక్షల నగదును ఇంట్లో పెడితే చోరీకి గురైందని, ఈ విషయమై పోలీసులను ఆశ్రయిస్తే పోలీసులు అనుమానంగా ఉన్నవారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. అయితే దళిత మహిళపై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, అయితే 24 తులాల బంగారం కనిపించకుండా పోయిందని, ఓ అమ్మాయి పెళ్లి ఆగిపోయే పరిస్థితి నెలకొందన్నారు. నాగేందర్, రేణుకలకు తాము అండగా ఉంటామని, అన్యాయం చేసిన వారే నేడు నీతులు చెబుతున్నారని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ల తీరును ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల జగన్, నాగమణి, శ్రీనునాయక్, పాల్గొన్నారు.

# మంతన్ గౌరెల్లి లో వీధిలైట్లు ఏర్పాటు

## మాజీ ఎంపీటీసీ అరవింద నాయక్



యాచారం మేజర్ న్యూస్ (ఆగస్టు 06): ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు రమాదేవి ట్రస్ట్ ప్రొపెక్టర్ డాక్టర్ సామల ప్రభాకర్ రెడ్డి, సామల సిరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మండల పరిధిలో మంతన్ గౌరెల్లి లో వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కడారి యాదయ్య, పఠాన్ అలీ ఖాన్, మాజీ వార్డ్ మెంబర్ యాట శ్రీనివాస్, పూజా రమేష్, పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ రెడ్డిలియూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషన్ , రవి, శివ, రాములు, లక్ష్మయ్య, కుమార్, నర్సింహా, రమేష్, సపవత్ జగ్గు,జంగయ్య, మెకానిక్ వెంకటేష్ గారు, బట్టు మల్లయ్య,యాదయ్య,, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్స్ లు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.